ప్రజాశక్తి

మంగళవారం 25 ఏప్రిల్ 2023 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

ముంచెత్తిన వాన

- కల్లాల్లోనే తడిసి ముద్దయిన జొన్న, మొక్కజొన్న
- అకాలవర్షంతో నష్టాలపాలవుతున్న రైతులు

వర్షానికి తడిసిన పసుపు కొమ్ములను చూపిస్తున్న రైతు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

అకాలవర్షాలతో రైతులు అల్లాడుతున్నారు. పంటలు చేతి కందే సమయానికి వర్షాలు అన్నదాతను దెబ్బతీస్తున్నాయి. ఖరీఫ్‌లో వరి కోతల సమయంలో వర్షం ఓదెలను ముంచెత్తింది. రబీలో మొక్కజొన్న కండె దశలో కురిసిన వర్షం రైతును నష్టపర్చింది. ప్రస్తు తం ఉన్న పంటను చేజిక్కించుకునే సమ యంలో అకాలవర్షం అన్నదాతను మరింత నష్టాలకు గురిచేస్తోంది. సోమవారం కురిసిన వర్షంతో మాగాణి భూముల్లో సాగుచేసిన జొన్న, మొక్కజొన్న పంటలు కల్లాల్లోనే తడిసి ముద్దయ్యాయి. కొంత భాగం గింజలు ▶ 3లో

మర్రిపూడిలో నేలకొరిగిన ట్రాన్స్‌ఫార్మర్

పాలకపక్షంలో అయోమయం

- సిఎం పర్యటనలో బాలినేని ఘటనతో నేతల మధ్య అంతరాలు
- చంద్రబాబు వై.పాలెం పర్యటన ఘటనల్లో ఒంటరిగా మిగిలిన మంత్రి
- ఎవరిదారి వారిదే అన్నట్లుగా ఉన్న పాలకపక్ష నేతలు.. కార్యకర్తల్లో సందిగ్ధం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పాలకపక్షంలో రాజకీయ పరిస్థితులు అయోమయంగా మారాయి. ఐక్యత ఎండమావిగా మారింది. జిల్లాలోని ముఖ్య నేతల మధ్య అంతరాలు పెరిగాయి. దూరం బాగా కనిపిస్తోంది. సమన్వయం అనేదీ ప్రశ్నార్థకమైంది. జిల్లాను నడిపించే నేతలు ఒకే వేదికపై ఉన్నా మాట్లాడుకునే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఎడాపెడా ముఖాలతో దర్శనమిస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు కూడా ఏం జరుగుతుందోనన్న సందిగ్ధంలో పడ్డారు. కార్యకర్తలూ గందరగోళంలో ఉన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గాల్లో అసమ్మతి నేతలు కూడా తమ పాత్రను పోషిస్తున్నారు. ఈ విభేదాలను మరింత పెంచి పోషిస్తున్నారనే చర్చ సాగుతోంది. ముఖ్య నేతలకు లేనిపోనివి చెబుతూ మరింత దూరం పెంచుతున్నారు. విభేదాలకు అగ్గి రాజేస్తున్నారనే చర్చ సాగుతోంది. ఇందుకు కారణాలను పరిశీలిస్తే.. రెండు పార్టీల్లోని అధినేతల పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలు.. అనంతర పరిణామాలే ప్రధానంగా కనిపిస్తున్నాయి. సిఎం జగన్ ఈ నెల 12న మార్కాపురం వచ్చారు. ఈబీసీ నేస్తం రెండో విడత సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో వేసే కార్యక్రమం ఇక్కడే నిర్వహించారు. ఆయన హెలికాప్టర్ దిగకముందు చోటుచేసుకున్న ఓ పరిణామం మొత్తం కార్యక్రమాన్నే గందరగోళంలో పడేసింది. హెలిప్యాడ్ వద్దకు వెళుతున్న సీనియర్ నేత బాలినేని కారును పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయన మనస్తాపానికి గురయ్యారు. సిఎం పర్యటనకు వెళ్లకుండా ఒంగోలు బయలుదేరారు. సంతనూతలపాడు వరకూ వచ్చారు. విషయం తెలుసుకున్న సిఎం జగన్ వెంటనే ఏం చేయాలో.. సిఎంఒను ఆదేశించారు. అక్కడ నుంచి ఫోన్లు రావడంతో బాలినేని వెనుదిరిగి ఆఖరు నిమిషంలో సిఎం ప్రసంగిస్తుండగా వేదికపైకి వచ్చారు. ఆయనతోనే బటన్ నొక్కించి వెళ్లిపోయారు. ఈ పరిణామాలు మంత్రి సురేష్‌కు, బాలినేనికి మధ్య మరింత దూరం పెంచాయి. పశ్చిమాన అవమానించారనే భావనలో బాలినేని ▶ 3లో

హిట్లర్‌కు పట్టిన గతే మోడీకి కూడా..

- కేంద్ర ప్రభుత్వ దుశ్చర్యలను ఆ మూడు పార్టీలూ ఖండించకపోవడం సిగ్గుచేటు
- బిజెపికి మద్దతు పలికే పార్టీలనూ ఓడించాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీకి కూడా హిట్లర్‌కు పట్టిన గతే పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్షపార్టీలు నిర్వహిస్తున్న ప్రజా చైతన్యభేరి సందర్భంగా సోమవారం కనిగిరి పట్టణంలోని క్లబ్‌రోడ్డులో బహిరంగ సభను సిపిఐ నాయకులు జిపి.రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభనుద్దేశించి బి.వెంకట్ మాట్లాడుతూ బిజెపిని, దానికి మద్దతు పలుకుతున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు సూచించారు. అధికారం కోసం రాష్ట్రంలో రెండు పార్టీలూ యాత్రలు చేపట్టారు తప్ప ప్రజల ప్రయోజనం కోసం కాదని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న దుశ్చర్యలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ గానీ, ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి గానీ, జనసేన గానీ ఖండించి.. ఎండగట్టే ప్రయత్నం చేయకపోవటం సిగ్గుచేటన్నారు. నవరత్నాలైన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు చూస్తుంటే అడ్డుకోకుండా అధికార, ప్రతిపక్షాలు మద్దతు తెలపటం సరికాదన్నారు. నల్లచట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు బిజెపి కట్టబెట్టేందుకు చూస్తే అడ్డుకొని రద్దు చేసే వరకు పోరాడింది ఎర్రజెండాలేనన్నారు. దేశసంపద ప్రజలకు చెందాల్సి ఉండగా కార్పొరేట్లకు కట్టబెడుతుంది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కేరళ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అందుకు కారణం ఎర్రజెండా పాలనేనన్నారు. బిజెపి మతోన్మాదానికి పాల్పడుతూ ప్రశ్నించే వారి గొత్తునొక్కే ప్రయత్నం చేస్తోందని, దాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రచారయాత్రలు చేసుకునే హక్కు దేశంలో ఎవరికైనా ఉందని, వాటిని అడ్డుకోవటం, ▶ 3లో

దిష్టిబొమ్మలుగా ఆర్బీకేలు

- రైతులకు భరోసా ఇవ్వని కేంద్రాలు
- ఆసుపత్రుల్లో పాములు సంచరిస్తుండటంతో సిబ్బంది భయాందోళన
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

వ్యవసాయంలో రైతాంగానికి అన్ని రకాల సేవలందించే దేవాలయాలుగా ప్రభుత్వం ప్రచారం చేస్తున్న రైతు భరోసా కేంద్రాలు దిష్టిబొమ్మలుగా మారాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు. సోమవారం బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచారానికే పరిమితమైన ఆర్బీకేలతో రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. ఈ విషయంలో అన్నదాతలు చాలా అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటనలకే పరిమితమవుతోందన్నారు. గిట్టుబాటు ధర అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతోందన్నారు. గతంలో రూ.6,500కు కొనుగోలు చేసిన పసుపు ప్రస్తుతం రూ.5 వేలకు పడిపోయిందని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు పసుపు అమ్ముకోలేక ▶ 3లో

పేదల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 7 నుంచి ఏడు లక్షల మంది సైనికులతో పీపుల్స్ సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల 23 వరకూ 1.65 కోట్ల కుటుంబాలకు గాను కోటి కుటుంబాలను కలిసినట్లు తెలిపారు. అందులో 79 లక్షల మంది కుటుంబాలు ప్రభుత్వానికి మద్దతుగా నిలవటం ఎంతో హర్షించదగ్గ విషమన్నారు. గతంలో ఏవైనా రెవెన్యూ తదితర పనులు ఉంటే ఆ పనుల కోసం గ్రామస్తులు తమ వ్యక్తిగత పనులు మానుకొని రూ.50, రూ.100 ఖర్చు పెట్టుకుని మండల కేంద్రాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగేవారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత అరగంట లేదా గంట వ్యవధిలోనే తమ పని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వస్తున్నారు. సచివాయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నట్లు తెలిపారు. సచివాలయాల ఏర్పాటుతో ప్రజలు సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకష్ణ, వైస్‌చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

డాక్యుమెంట్ పోయినది

పి.సి.నాయుడునగర్ , నెల్లూరు- II గ్రామానికి చెందిన గ్రంధి బాలాజీ మరియు సాగర్ గ్రంధి ఎక్స్ పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు 2472/1970, 6439/1991 మరియు 2536/1992 సింగరాయ కొండలోని ఆర్‌టిసిబస్టాండ్‌కు వస్తుండగా పోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

గ్రంధి చల్లారావు
M/S సాగర్‌గ్రంధి ఎక్స్ పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్.
సింగరాయకొండ, ప్రకాశం జిల్లా
Mobile : 9848122325

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్.నెం.82/2013

1. పోశం తిరుపతమ్మ వగైరాలు .....వాదులు

వర్సెస్

గువ్వల వెంకటస్వామిరెడ్డి వగైరాలు...ప్రతివాదులు

టు,
డి10, గువ్వల నాగరాజ్యం, 50 సం॥లు
భర్త కుపిరెడ్డి ఉమామహేశ్వరరెడ్డి
బెల్లంకొండవారిపాలెం గ్రామం,
తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా యందు మీరు 10వ ప్రతివాది అయి ఉండి, మీకు కోర్టు ద్వారా నోటీసు పంపిననూ, మీరు నోటీసు తీసికొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయు నిమిత్తం తేది 28-04-2023కి వాయిదా వేసిఉన్నారు. కనుక ఆరోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడ మైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

వాయిదా తేది : 28-04-2023

వేరేసి రమణారెడ్డి, బి.కామ్., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 94412 75441

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-112/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) ..... DISPUTANT

Vs

2) OGGU VENKATA PAVAN KUMAR S/o RAMANA MURTHY aged about 44 years R/o H.No: 6-1193, main road, Darsi, Prakasam (Dt)
4) POKURI VENKATA SATHISH BABU S/o KOTAIAH, aged about 62 years, H.No: 6-1123, Kurichedu Road, Darsi, Prakasam (Dt) .... Opponents

NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 2,74,734/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-105/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1) SATYANARAYANA SRI RAM S/o VELUGONDAIAH aged about 48 years R/o OGANGADEVEPALLI (Village) Donkonda (Mandal), Prakasam (Dt) Cell No: 7288831287.
2) ANKILLA SUMAN S/o HANUMANTHU, aged about 40 years, C/o M/s Punnami chit funds pvt ltd, Darsi Branch Manager, R/o above MRF show room, Podili Road, Darsi, Prakasam (Dt) .... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 6,10,432/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-115/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .....DISPUTANT

Vs

1)KIKKARU (Alias) Kakikkkuru Venkata Ramana Reddy S/o Ramachandra Reddy, aged about 46 years H.No: 4-902, Gandhi Bazar, Darsi, Prakasam (Dt) Cell No: 8790225613
2)KARNA JAGAN MOHAN REDDY S/o VEERA REDDY, aged about 45 years, R/o Cristiean palem, Chinthala Palem (Vl) Darsi (Mandal), Prakasam (Dt) He is working as a Panchayath Secretay, Avilamanda (GP) Kurichedu (Md) .... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 56,807/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-113/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) ...... DISPUTANT

Vs

1) PATHAN HUSSEN KHAN S/o MOULALI aged about 52 years R/o Addanki Road, Near Sri Vani School, Puchaala Mitta, Darsi, Prakasam (Dt) Cell No: 9866391385.
2) ALAMOTHU AMARNATH S/o ISRAIL, aged about 42 years, C/o M/s Sridevi Dairy Faram, Kothapalem (Village) Darsi, Prakasam (Dt) Cell No: 9052251525
3) SHAIK LALJAN BASHA S/o BUDE SAHEB, aged about 42 years, C/o Kichidi Point Opp- K.V.B. Bank, Lankojupalli Road, Darsi, Prakasam (Dt) .... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 1,10,288/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-109/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1)KASAIAH PUJA@BOJJA KASAIAH S/o SIDDAIAH, aged about 73 years R/o Tummala Cheruvu (Vl) R/o, Tarlupadu (Mandal), Prakasam (Dt) Cell No: 9912112221.
2)ESLAVATH LAKSHMAN NAIK S/o VENKATESWARLU NAIK, aged about 36 years, R/o Peddadornala (Vl) and (Mandal), Police Canistable-1050. He is present working Pedda dornala Police station, Prakasam (Dt) Cell No: 7386993291.
3)UPPU RAMA KRISHNA S/o VENKATESWARLU, aged about 38 years, R/o TADI Street Markapur town, Police Canistable-1201. He is present working Pedda dornala Police station, Prakasam (Dt) .... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 1,49,709/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

ఒంగోలు ఫ్యామిలీ జడ్జి (8వ ADJC) వారి కోర్టులో

IA No 697/2021,
O.S.NO 19/2009

పేర్ల విష్ణు శ్రీహర్షవర్ధన్ వగైరా.
....పిటిషనర్లు/వాదులు

వర్సెస్

పేర్ల గణేష్ (డైడ్) వగైరా
.... రెస్పాండెంట్లు /ప్రతివాదులు

నోటీసు
అర్3), మెస్సర్స్ శ్రీ వెంకట సత్యనారాయణ రైస్ & డాల్ మిల్లు రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్,కర్నూల్ రోడ్డు, ఒంగోలు. కేరాఫ్ మూర్తి స్వీట్స్, ట్రంకు రోడ్డు ఒంగోలు.
అర్8) చీకటిమల్ల జానకి, భర్త వెంకటేశ్వరరావు, (తండ్రి చీమకుర్తి సాంబమూర్తి) డోర్ నెంబర్.49-1-52, శ్రీపతి సుబ్బారావు గారి ఇల్లు మిరియాల పాలెం, ట్రంకు రోడ్డు ,ఒంగోలు.

పిటిషనర్లు దావా నెంబర్19/2009 లోని తీర్పును రివ్యూ చేయమని కోరుతూ పిటీషన్ నెంబర్ 697/2021దాఖలు చేసి, మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందన ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది.12-05-2023 న ఉదయం 10:30 గంటల కి మీరు గానీ మీ అడ్వకేట్ గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకోనవల్సింది లేనిచో మీ పరోక్షమున విచారణ జరిపి తీర్మానించబడునని తెలియజేయడ మైనది

// కోర్టు వారు ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ల యొక్క అడ్వకేట్
ఒంగోలు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-117/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) ....DISPUTANT

Vs

1) HEBEL KUMAR BOPPURI S/o CHINNA SAMYELU aged about 57 years R/o CHRISTIANPALEM,CHEEMAKURTHI (Mandal), Prakasam (Dt) Cell No: 8985312516.
2) EDLURI DANAMMA w/o HEBEL KUMAR BOPPURI, aged about 52 years, R/o CHRISTIANPALEM,CHEEMAKURTHI (Mandal), Prakasam (Dt) Cell No: 985312516. She is working as a Multi Health Supervisor, Mandal Primry Health Center, Donakonda, Prakasam (Dt)
3) JANGALA DAVID RAJU S/o J.CHINNAIAH, aged about 57 years, R/o darga Center, Korisapadu, Medarametla, Prakasam (Dt) Cell No: 9989084121. He is working as a warden/Matrongrade - II, govt boyes hostel, Kuichedu, Prakasam (Dt) ... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 1,64,549/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

OS No 219/2022

Between
Kaja Venkata Purna chandra Rao being minor Rep by his natural guardian mother kaja Aadi Lakshmamma మరియు ఒకరు ...వాది
మరియు
Kota Padmavati Rep by Her GPA Agent Balina sudhakar. మరియు ఇతరులు
.... ప్రతివాదులు

To
D6 , మన్నం రాధా రాణి, భర్త ఆంజనేయులు, వయస్సు 50 సంవత్సరాలు, నివాసం: జడ్పీ కాలనీ ,మంగమురు డొంక ,ఒంగోలు ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకోనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 03-05-2023 కు వాయిదా వేసి ఉన్నారు ఆ రోజు ఉదయం 10 గంటలకు30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజా యిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పులిపాక రఘురామ్
అడ్వకేట్,బాపట్ల

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-106/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1)MULLA JAKEER HUSSEIN S/o JAINILABDIN, aged about 52 years, R/o Mulla Cell Point, Opp- R.T.C. Bus stand, Podili, Prakasam (Dt) Cell No: 9160869869.
2)G.S.RAJALINGACHARY KANDHUKURI S/o NAGESWARA RAO, aged about 52 years, R/o. Ramakrishna Nilayam, upstair, GODUGUPALEM, ONGOLE, Prakasam (Dt) Cell No: 9542521293.
3)SYED BADE KHASIM S/o HASAN AHMAD aged about 49 years, H.No: 37-1383/11A, Indira Nagar, Ongole, Prakasam (Dt) He is working as a Irrigation & C.A.D. Department , Senior Assitant, Veligonda Project Division, Dornala, Prakasam (Dt)
4)KHADAR BASHA MULLA S/o MAHABOOB BASHA, aged about 58 years H.No: 8-239, N.G.O. Colony 5th line, Podili, Prakasam (Dt) He is working as a Southern Power Distribution Company A.P. LTD, Designation-Li, Kanigiri Division .... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 4,63,839/- with subsequent interest and costs and the matter stands posted to on 12-05-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.

Place:- Ongole
Date:- 21-04-2023
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

గ్రామ పంచాయతీ కార్యాలయం
అల్లూరు, కొత్తపట్నం మండలం

ఆర్. సి నెం: 16/2023 **టెండరు ప్రకటన** తేది : 24-04-2023

ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామ పంచాయతీ నందు 2023-24 సం.నకు ఈ క్రింది పేర్కొన్న పనులకు సీల్డు టెండర్లు తేది. 28-04-2023 మధ్యాహ్నం 2-00 గం.లకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అందజేయవలసినదిగా కోరడమైనది. వివరములకు కార్యాలయపు పనివేళలలో సంప్రదించగలరు. టెండర్లు నిర్వహణ, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీకి సర్వ హక్కులు గలవు.

వ.నెం.	పనివివరము.	ధరావత్తు
1.	పి.హెచ్ సామానులు.	రూ. 200/-
2.	పి.డబ్లుఎస్ సామానులు.	రూ. 200/-
3.	విద్యుత్ సామానులు, విడిబాగాలు .	రూ.200/-
4.	కార్యాలయపు స్టేషనరీ, ఫర్నిచరు.	రూ.100/-
5.	పంచాయతీ సిబ్బందికి దుస్తులు, సామానులు.	రూ. 100/-
6.	ఇండ్లకు నంబర్లు వేయుట.	రూ. 100/-
7.	కాంట్రాక్టు సిబ్బంది 1సం.నకు పనిచేయుటకు.	రూ. 100/-

స్థలం: అల్లూరు
తేది: 24-04-2023

(సం. ఐ.పి.రామారావు)
పంచాయతీ కార్యదర్శి
అల్లూరు గ్రామ పంచాయతీ

చేసిన పనులకు బిల్లులు ఏవీ?

ప్రజాప్రతినిధుల ఆవేదన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలంలో చేసిన పలు అభివృద్ధి పనులు, భవనాలకు సంబంధించిన బిల్లులు రావటం లేదని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు. ఇంకొల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బండారు అనూష అధ్యక్షతన జరిగింది. జడ్పీటీసీ సభ్యురాలు భవనం శ్రీలక్ష్మి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు చేసిన పనులకు బిల్లులు వచ్చేలా కృషి చేయాలని కోరారు. బిల్లులు రాకపోతే పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. స్పందించకపోతే జిల్లా సమావేశంలో మాట్లాడుతామని చెప్పారు. పంచాయతీరాజ్ ఏఇ లేక, చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నామని గంగవరం ఎంపిటిసి సభ్యులు మేకల రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 4 సంవత్సరాల క్రితం చేసిన సిమెంటు రోడ్డుకు నేటికీ బిల్లు రాలేదని ఇంకొల్లు ఎంపిటిసి సభ్యులు రావి పేరయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీరాజ్ శాఖ బిల్లుల విషయంలో ఒకరిపై ఒకరు చెప్పుకొని అప్పులపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగైతే రాబోయే ఎన్నికల్లో ప్రజల ముందుకు ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. సమావేశానికి పంచాయతీరాజ్ శాఖ డిఇ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తూతూమంత్రంగా సమావేశాలు నిర్వహించి సమస్యను పైఅధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకపోతే వచ్చే సమావేశానికి సభ్యులము రామని తేల్చిచెప్పారు. విద్యాశాఖపై మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు అందిస్తున్న పలు పథకాలను గురించి వెలుగు ఏపిఎం తేళ్ళ మోహన్‌రావు వివరించారు. సమావేశంలో ఇఓఆర్‌డి ఎ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఇ జాగర్లమూడి రమేష్‌బాబు, గృహ నిర్మాణశాఖ ఏఇ రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు షేక్ ఆయేషాబుడే, పావులూరు సర్పంచ్ పులఖండం సుబ్బాయమ్మ, ఇంకొల్లు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం ఎమీమా, పశుసంవర్ధక శాఖ ఏడిఏ వెంగళరావు, ఇడుపులపాడు సర్పంచ్ బండారు సుమతి, కో ఆప్షన్ సభ్యులు సుభాని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రావి వాణి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు బ్రిడ్జి కోర్సు

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం పరిసర ప్రాంత గ్రామాలలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బ్రిడ్జి కోర్సును ప్రారంభిస్తున్నట్లు చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ అన్నారు. బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో సోమవారం బ్రిడ్జి కోర్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ వేటపాలెం పరిసర ప్రాంతాలలో శతాబ్ది కాలానికి పైగా విద్యా సుగంధాలను వెదజల్లుతూ ఎందరో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించిన ఘనత బిబిహెచ్‌కు దక్కిందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కమిటీ వైస్ చైర్మన్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు మాట్లాడుతూ ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్రాంత మున్సిపల్ సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, నైతికత అలవర్చుకోవాలని, ఎదుగుదలకు ఇది ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి సిహెచ్ వాసుదేవరావు, మాజీ సంయుక్త కార్యదర్శి కే నాగమాంబ, మధ్యాహ్నం భోజన దాత గొల్లపూడి సీతారాం, నీలకంఠేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలను సన్మానించారు. అనంతరం తరగతులు ప్రారంభమయ్యాయి.

రొయ్యల వ్యానును ఢీకొన్న లారీ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రొయ్య పిల్లలను తరలిస్తున్న బొలెరో వ్యాన్‌ను లారీ ఢీకొన్న ఘటనలో సుమారు రూ.3 లక్షల విలువగల రొయ్య పిల్లలు నేలపాలయ్యాయి. వ్యాన్ డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి బయట పడ్డాడు. ఈ ఘటన సోమవారం వేకువజామున కోనంకి వద్ద జాతీయ రహదారిపై జరిగింది. అందిన వివరాల ప్రకారం.. ఎత్తిమొక్కలపాలెం నుంచి బొలెరో వ్యాన్‌లో రొయ్యపిల్లల లోడుని ఏలూరు జిల్లా సింగరాయపాలెం గ్రామానికి డ్రైవర్ తీసుకెళుతున్నాడు. ఈ వాహనం మార్టూరు సమీపంలోని కోనంకి హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్దకు రాగానే వాహనాన్ని నిలిపి డ్రైవర్ కాలకృత్యాలు తీర్చుకుంటున్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై నిలిపి ఉన్న బొలెరో వాహనాన్ని వెనుక నుంచి ఛత్తీస్ గఢ్ వెళుతున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో బలంగా ఢీకొట్టాడు. లారీ బొలెరో మీదకు వస్తున్న విషయాన్ని డ్రైవర్ పసిగట్టి తప్పించుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. లారీ ఢీకొట్టడంతో బొలెరో వ్యాన్ పక్కనే రోడ్డు మార్జిన్‌లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న రొయ్య పిల్లల ప్యాకెట్లు రోడ్డు మీద చెల్లాచెదురుగా పడటంతో రొయ్య పిల్లలు మృతిచెందాయి. హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

హిట్లర్‌కు పట్టిన గతే మోడీకి కూడా..

(మొదటిపేజీ తరువాయి)

కేసులు పెట్టడం సరికాదని విమర్శించారు. దేశంలోనే కాదు.. రాష్ట్రంలోనూ బిజెపి దుశ్చర్యలను అడ్డుకొని అధికారంలోకి రాకుండా అడ్డుకొనేందుకు పోరాడేది ఎర్రజెండానేనని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జి ఈశ్వరయ్య, ఎంఎల్ నారాయణ, వై రవీంద్రబాబు, సిపిఎం జిల్లా నాయకులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు ప్రసంగించారు. సిపిఎం నాయకులు పిసి కేశవరావు, ఊసా వెంకటేశ్వర్లు, కొమ్మలపాటి మాల్యాద్రి, బడుగు వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, పిల్లి తిప్పారెడ్డి, సిపిఐ నాయకులు సయ్యద్ యాసిన్, జి బాలిరెడ్డి, మస్తాన్, గాయత్రి పాల్గొన్నారు.

పాలకపక్షంలో అయోమయం

(మొదటిపేజీ తరువాయి)

అప్పటి నుంచి మనస్తాపంలోనే ఉన్నారు. జిల్లాలో అన్నీ తానై ఉన్న తనకు ఇలాంటి పరిస్థితి రావడానికి మంత్రి సురేష్ కారణమని బాలినేని బలంగా భావిస్తున్నారు. అందుకే ఆయనతో విభేదించి తన పని తాను చేసుకుంటున్నారు. తర్వాత పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలోనూ ఇద్దరూ పాల్గొన్నారు. మాట్లాడుకోవడం కనిపించలేదు. ఎవరిదారివారిదే అన్నట్లుగానే ఉన్నారు. దీంతో పార్టీలో వీరిద్దరిపై పలు రకాలుగా చర్చ సాగుతోంది. ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగిందనే చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు మంత్రి ఆదిమూలపు సురేష్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం మరో వివాదానికి దారితీసింది. ఆయన తీసుకున్న నిర్ణయంపై పార్టీలోనే ఏకాభిప్రాయం కనిపించలేదు. చంద్రబాబు, లోకేష్ దళితులకు క్షమాపణ చెప్పాలనే ఎజెండాపైనా స్పష్టత లేదు. పాత నినాదాన్ని తెరపైకి తెచ్చి ఇప్పుడు కొత్తగా ఆందోళన చేపట్టారు. చంద్రబాబు వస్తున్న దారిలోనే ఆయన క్యాంపు కార్యాలయం ఉంది. అక్కడ నల్ల బెలూన్లు, నల్లచొక్కాలు ధరించి సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబు రాగానే ఆయన్ను అడ్డుకునే యత్నం చేశారు. తర్వాత రాళ్ళు రువ్వుకోవడంలు జరిగాయి. ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబుపై దాడి చేశారనే ప్రచారం రాష్ట్రస్థాయిలో చర్చ సాగింది. ప్రతిపక్ష నేతను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అనేది అధికార పార్టీలోనే ఏకాభిప్రాయం కనిపించలేదు. ఇలా అడ్డుకోవడం సరికాదనే అభిప్రాయంలో ఎక్కువ మంది నేతలున్నారు. అందుకే ఎవరూ నోరువిప్పలేదు. దీంతో మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ వ్యవహారంలో ఒంటరిగానే మిగిలారని చెబుతున్నారు. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో చంద్రబాబు చేసిన ఆరోపణలకు స్థానిక ఎమ్మెల్యేలు తమదైన శైలిలో స్పందించారు. వైపాలెంలో మాత్రం అందుకు భిన్నంగానే ఘటనలు చోటుచేసుకున్నాయని పార్టీలో చర్చ సాగుతోంది. మంత్రి సురేష్ వ్యూహం ఏమిటన్నదీ స్పష్టత లేదు. మార్కాపురం ఘటనతో అంతర్మథనంలో ఉన్న నేపథ్యంలో దాన్నుంచి బయటపడేందుకు ఇలా చేశారనే చర్చ తూర్పు ప్రాంత నేతల్లో జరుగుతోంది. అందుకే బాలినేని కూడా మౌనంగా ఉన్నారని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు. సిఎం జగన్ పర్యటనతో వైసిపిలో మొదలైన విభేదాలు.. వివాదాలు.. చంద్రబాబు పర్యటన తర్వాత మరింత బలపడ్డాయి. ఆ పార్టీ నేతల మధ్య అగాథాన్ని పెంచాయనే చెప్పొచ్చు. జిల్లా నాయకత్వంపైనా చర్చ సాగుతోంది. సిఎం జగన్‌కే కనిగిరి నియోజకవర్గ ద్వితీయశ్రేణి నేతలు ఎమ్మెల్యే బుర్రాపై ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే.

ముంచెత్తిన వాన

(మొదటిపేజీ తరువాయి)

ఆరబెట్టుకుంటుండగా మరికొంత భాగం కండె ఓదె దశలోనే వర్షానికి తడిసిపోయింది. మొక్కజొన్న పంట అత్యంత సున్నితంగా వుంటుంది. ఏ మాత్రం గింజ తడిసినా ఫంగస్ ఏర్పడి దెబ్బతినే ప్రమాదం వుంది. దీంతో ధరలో తీవ్ర కోత పడి నష్టాలకు గురి చేస్తుంది. లంక గ్రామాల్లో సాగుచేసిన పసుపు పంట వర్షం ధాటికి తడిసిపోయి కల్లాల్లో నీరు నిలబడింది. దీని వల్ల నాణ్యత కోల్పోయి నష్టాలబారిన పడతామని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. ఇదే రీతిలో కొల్లూరు మండలంలో నెలకొన్న ఇటుక పరిశ్రమ నష్టాల ఊబిలో చిక్కుకుంది. ఈ ఏడాది రెండు విడతలుగా కురిసిన వర్షానికి పచ్చి ఇటుక తడిసి పాడైపోయింది. ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు బట్టీల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మర్రిపూడి: మండలంలో పెనుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఆదివారం రాత్రి వీచిన పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. చిమట, చిలంకూరు, కాకర్ల గ్రామాలలో సుమారు 15 విద్యుత్ స్తంభాలు, ఒక ట్రాన్స్‌ఫార్మర్ విరిగి పడ్డాయి. చిమట పంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభం విరిగి.. ట్రాక్టర్ ట్రాలీ మీద పడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

దిష్టిబొమ్మలుగా ఆర్బీకేలు

(మొదటిపేజీ తరువాయి)

రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొక్కజొన్న, పసుపు, వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి.. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు రావడం లేదన్నారు. సీజన్ వారీగా రైతులు పండించే పసుపు, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఉత్తర్వులు అధికారులకు ఇప్పటివరకు అందలేదన్నారు. అకాల వర్షాలకు రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. దీనికి తోడు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు.

పిహెచ్‌సిల్లో వసతులు కరువు

బాపట్ల జిల్లాలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక వైద్యులు, నర్సులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రమాదేవి అన్నారు. దీంతో ప్రజలకు వైద్య సేవలు అందించలేకపోతున్నారని తెలిపారు. పలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ గోడలు లేక, మరికొన్ని పీహెచ్‌సిల్లో నైట్ వాచ్‌మెన్ లేక, రాత్రివేళల్లో ఆసుపత్రుల్లో పాములు సంచరించడంతో విధులు నిర్వర్తించే వైద్యులు, నర్సులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారని చెప్పారు. ప్రతి ఇంటికీ 'జగనన్న' స్టిక్కర్లు ఒకరు అతికించే పనిలేకుండా ప్రజలే స్వచ్ఛందంగా స్టిక్కర్లను తమ ఇళ్లకు తామే అతికించుకునే అందమైన పాలన రాష్ట్రంలో కొనసాగాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమోహన్, పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేయాలి

ప్రజాశక్తి-బాపట్ల

పర్యావరణానికి హాని కలిగించే అక్రమ ఇసుక తవ్వకాలను నిలుపుదల చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రఘుకాంత్ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘు కాంత్ మాట్లాడుతూ గత నెల 23న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(చెన్నై) ఆంధ్ర రాష్ట్రాల్లో పర్యావరణానికి హాని కలిగించే ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని కలెక్టరును కోరినట్లు తెలిపారు. ఇసుక అక్రమార్కులు తిరిగి కొత్తగా పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అప్పటివరకు ఇసుక తవ్వకాలు జరపకూడదని న్యాయస్థానం పేర్కొందన్నారు. అయినప్పటికీ అధికార పార్టీ నాయకులు కొందరు అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అన్నారు. జేపీ అనే ఒక డొల్ల సంస్థను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి వందల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు. తిరిగి న్యాయస్థానం తీర్పు వెలువరించే వరకు బాపట్ల ఏరియాలో సైతం అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపేయాలని జిల్లా కలెక్టరుకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రేపల్లె జనసేన నాయకులు గల్లా చందు, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు, సోమరౌతు అనూరాధ, సంయుక్త కార్యదర్శి చందోలు ప్రసాద్, కర్లపాలెం మండలం అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, రేపల్లె పట్టణ అధ్యక్షుడు మహేష్, నగరం మండల అధ్యక్షుడు గోపరాజు ఉదయ్ కృష్ణ, కారుమూరి అంజనేష్, కత్తి నాగలక్ష్మి, బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మాదసాని బాలాజి, బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల జనసైనికులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం అన్నసముద్రం గ్రామ పొలిమేరలో పొట్టేలు పందాలు నిర్వహిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. త్రిపురాంతకం ఎస్ఐ వెంకట సైదులు తనకు అందిన సమాచారం మేరకు అన్నసముద్రంలో పొట్టేలు పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై సోమవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 11 మంది నిర్వాహకులను, రెండు పొట్టేళ్లను, ఒక లక్ష 11 వేల రూపాయలు నగదును స్వాధీన పరుచుకున్నారు. అరెస్టయిన 11 మందిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గొడుగులు పంపిణీ చేస్తున్న సీఐ ఫిరోజ్

దాతల కృషి అభినందనీయం: సీఐ ఫిరోజ్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

జీవనోపాధి కోసం మండుటెండలో ఎటువంటి నీడ లేకుండా వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీకి ముందుకు వచ్చిన అభయ ఫౌండేషన్, అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కృషి అభినందనీయమని మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఫిరోజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రం మార్టూరు ప్రధాన కూడలిలో చెప్పులు కుట్టే వృత్తి చేసుకునేవారికి, వీధి వ్యాపారులకు, తోపుడు బండ్లు మీద వ్యాపారం చేసుకునే వారికి, ఎండ నుంచి రక్షణ కల్పించే గొడుగులను సీఐ ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవార్డు స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, రూ.30 వేల విలువైన గొడుగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజి, కార్యకర్తలు రామదాసు, రాజేశ్వరి, బాలబ్రహ్మయ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

యద్దనపూడి ఎస్‌ఐగా హనోక్

ప్రజాశక్తి-యద్దనపూడి

యద్దనపూడి స్టేషన్ ఎస్‌ఐగా కట్టా హనోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిన్నగంజాం నుంచి ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐకి ఎఎస్ఐ శేషసాయి, పోలీసు సిబ్బంది కుమార్, రవి, వాణి, సచివాలయ మహిళా పోలీసులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

సోమవారం మేదరమెట్ల ఎస్‌ఐగా పి నాగశివారెడ్డి, కొరిశపాడు ఎస్‌ఐగా జివి చౌదరి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

ఎస్‌ఐలు జివి చౌదరి, పి నాగశివారెడ్డి

భట్టిప్రోలు కార్యదర్శిగా కోట శ్రీనివాసరావు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కోట శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన దుగ్గిరాల, రేవేంద్రపాడు తదితర గ్రామ పంచాయతీలలో కార్యదర్శిగా పనిచేశారు. గత ఏడాది కాలంగా భట్టిప్రోలుకు రెగ్యులర్ కార్యదర్శి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి కార్యదర్శిగా వెల్లటూరు పిఎస్ రాంకుమార్ ఆధ్వర్యంలో పాలన పూర్తిగా కుంటుపడింది. ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోగా పాలకవర్గంలో విభేదాలు సృష్టించారనే అపవాదులు కూడా ఉన్నాయి. పాలకవర్గంలో నెలకొన్న విభేదాలను కార్యదర్శి శ్రీనివాసరావు ఏ మేరకు సమన్వయపర్చి గాడిన పెడతారో చూడాల్సివుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది, సర్పంచ్ మరియు సభ్యుల సహకారంతో తన శక్తివంచన లేకుండా ఏకతాటిపై నడిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ మేరకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అవార్డు అందుకున్న అప్పయ్యచౌదరి

సర్పంచ్‌కు అవార్డు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని పడమట పెద్దివారిపాలెం గ్రామ పంచాయతీ సోషియల్లీ సెక్యూర్డ్ గ్రామంగా ఎన్నికయింది. ఆ గ్రామ సర్పంచ్ కె అప్పయ్య చౌదరికి సోమ వారం 30వ జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా అవార్డును పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారి ప్రదానం చేశారు. అవార్డుల కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు సుధాకర్, సూర్యనారాయణ పాల్గొన్నారు. అవార్డు అందుకున్న అప్పయ్యచౌదరిని ఎంపిడిఒ కృష్ణకుమారి, పరిపాలనాధికారి దక్షిణామూర్తి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా..

'ట్రామా కేర్' ఏర్పాటు చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. రోడ్డు భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా వైద్యశాల ఏర్పాటయ్యే వరకు ట్రామా కేర్ సెంటర్ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణించి తక్షణమే నిలుపుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వగానే 250 ఆర్టీసీ బస్సులను కాలం చెల్లినవిగా గుర్తించి నిలుపుదల చేశామని ఆర్టీసీ ఆర్ఎం రామారావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖలకు ఆ ఉత్తర్వులను పంపాలని అన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో రహదారుల విస్తరణ వేగంగా చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరగకుండా సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.

రోడ్డు భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు.

చీరాల-రేపల్లె మధ్యలోని 216-జాతీయ రహదారి జిల్లాలో 97 కిలోమీటర్ల పొడవున ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి 50 కిలోమీటర్ల దూరానికి ఒకచోట వాహనాల నిలుపుదల, విశ్రాంతి ప్రాంతం ఏర్పాటు చేయాలనే నిబంధనను ఆయన గుర్తు చేశారు. బాపట్ల జిల్లాలో సుదూర ప్రాంతం జాతీయ రహదారి ఉండగా ఎన్‌హెచ్ఎ అధికారులు ఎందుకు నిర్మించలేదని నిలదీశారు. బాపట్లకు ఏడు కిలోమీటర్ల దూరంలో ఒకటి ఏర్పాటు చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి తక్షణమే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2022 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 645 ప్రమాదాలు జరుగ్గా, 2023లో ఇప్పటివరకు 118 ప్రమాదాలు నమోదయ్యాయన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాలని కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశించారు. వారంలో ఒకరోజు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులంతా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో విధిగా పాల్గొన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాహనాల తనిఖీలు మరింతగా పెంచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా ఇప్పటికే వేగ నియంత్రణకు ఏర్పాట్లు చేశామని జిల్లా అదనపు ఎస్పీ మహేష్ తెలిపారు. సమావేశంలో ఆర్డీవో ఏ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ, అనుబంధ శాఖల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలి: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'స్పందన' నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

స్పందన అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు వారి సమస్యను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఫిర్యాదిదారులు సమస్యలను కూలంకషంగా విని, వారి అర్జీలను పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు నిర్ణీత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. వరకట్నం వేధింపులు, కుటుంబ సమస్యలు, భూవివాదాలు, ఆర్థికపరమైన లావాదేవీల సమస్యలు, ఇతర సమస్యలతో మొత్తం 46 మంది అర్జీదారులు స్పందన ద్వారా వారి సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, డిసిఆర్‌బి డిఎస్‌పి జి లక్ష్మయ్య, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పంగులూరు

పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రావలసిన పెండింగ్ జీతాలు మొత్తం ఇవ్వాలని, పారిశుధ్య కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని, రాజకీయ నాయకుల ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పంగులూరులోని మండల పరిషత్ కార్యాలయం ముందు మండలంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ధర్నా చేశారు. నెలల తరబడి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నా అనారోగ్యాలకు గురవుతున్నా జీతాలు మాత్రం ఇవ్వటం లేదని, తమకు ముందు ఉన్న వారిని అడిగి జీతాలు తీసుకోమని ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు అనడం సరైనది కాదని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో, సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ పారిశుధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంఘం కార్యదర్శి నూతలపాటి బాబురావు, పలు గ్రామాల పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు

కుంకలమర్రులో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-కారంచేడు: మండలంలోని కుంకలమర్రు గ్రామ పంచాయతీ సచివాలయం-1 లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పర్చూరు ఏఎంసి చైర్మన్ జువ్వ శివరాం ప్రసాద్, కరంచేడు ఎంపీపీ నీరు కట్టు వాసు బాబు, మండల కన్వీనర్ దండ చౌదరి బాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో బుక్ డిపాజిట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ ఆదేశాలకు అనుగుణంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బొమ్మల కోటేశ్వరి ఉత్తర్వుల మేరకు బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో బుక్ డిపాజిట్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని కిషోర్, బచ్చు వీరాంజనేయులు, ఎంపిటిసి అంజమ్మబాయి, పంచాయతీ సెక్రెటరీ కుమారి పి వాణి, కొత్తూరు గ్రామ సచివాలయ సిబ్బంది బుక్ డిపాజిట్ సెంటర్ నిర్వాహకుడు దూపాటి ధనశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడదాం రండి

ప్రచారభేరి కార్యక్రమంలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రమాదంలో ఉన్న భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీసేందుకు ప్రతి ఒక్కరూ కదలి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం, సిపిఐ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్రంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం.. నినాదంతో బాపట్ల పట్టణంలో ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశ సంపదను ఆదానీ వంటి కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను కట్టబెట్టేందుకు నరేంద్ర మోడీ వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారన్నారు. ప్రధాని మోడి పన్నాగాలను తిప్పి కొట్టేందుకు ప్రజలు తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎదురుకానుందన్నారు. దేశ సంపదను కళ్ల ముందే ఆదాని వంటి బడా బాబుల సంస్థలకు కట్టబెడుతుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు.

ప్రచార భేరి నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

దీన్ని ప్రతిఘటించాలన్నారు. ప్రకృతి సంపదను దోచుకుంటూ మానవ నిర్మిత విశాఖ ఉక్కును ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు మోడీ కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన ప్రచార భేరీ 30వ తేదీ వరకు జరిగే ప్రచారంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మోడీని సాగనంపే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. బాపట్ల పాత బస్టాండ్ నుంచి ఆరంభమైన ప్రచార భేరి తవ్వకాలువ నుంచి అంబేద్కర్ సర్కిల్, రథం బజారు ద్వారా తిరిగి ఎన్జీవో హోంకు చేరింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, పార్టీ సీనియర్ నాయకులు జెబి శ్రీధర్, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని సాగనంపాలి

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడు కుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షేక్ మాబు తెలిపాడు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రచార భేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ సంపదను లూటీ చేసి కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని దివాళా తీయిస్తుందన్నారు. కార్మికుల హక్కులు కాలరాస్తుందన్నారు. ప్రజలపై పన్నుల రూపంలో భారాలు మోపుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 30న సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్ద ప్రచార భేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, మండల కార్యదర్శి ఎం.అంజయ్య, సిపిఎం జిల్లా నాయకులు పి.వెంకట్రావు, బంకా సుబ్బారావు, నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు,ఎ.శేషారావు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని సాగనంపాలని సిపిఐ జిల్లా నాయకుడు ఉప్పుటూరి ప్రకాశం తెలిపారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదకొత్తపల్లి గ్రామంలో బైకుర్యాలీ నిర్వహించారు. అనంతరం దొడ్డవరప్పాడు, వెంకటరాజు పాలెంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నల్లూరి మురళి, బొమ్మల గోపి నలజర్ల శ్రీను సురేష్ పావులూరి అంజయ్య, సిపిఎం నాయకులు కనపర్తి సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, ఖాసిం, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 25న నిర్వహిస్తున్న ప్రచార భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకుడు అందే నాసరయ్య, సిపిఎం నాయకుడు దగ్గుపాటి సోమయ్య ఆధ్వర్యంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేంద్రంలోని బిజెపిప్రభుత్వం ప్రభుత్వ రంగ ఆస్తులైన ఎల్ఐసి, జిఐసి, పోస్టల్, బ్యాంకులు, ఎయిర్ ఇండియా, రైల్వే సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా సిపిఎం,సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 25న మార్కాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. రమాదేవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకుడు గుమ్మా బాలనాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు డికెఎం. రఫీ, సిపిఎం పట్టణ నాయకులు పి.రూబెన్, జవ్వాజి రాజు, సిపిఐ నాయకుడు గుండాల కాశయ్య పాల్గొన్నారు. **టంగుటూరు :** ప్రభుత్వ రంగాల న్నింటినీ కార్పొరేట్లకు కట్టబెట్టి, రాజ్యాంగం ఆశయాలను నిర్వీర్యం చేయడమే మోడీ ప్రభుత్వం లక్ష్యమని సిపిఐ మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్ తెలిపారు. మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మండల పరిధిలోని కొణిజేడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోజెస్ మాట్లాడుతూ ఆదానీ, అంబానీల ఆస్తులు ఇంకా పెంచేందుకే మోడీ ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలను మోపుతోందని విమర్శించారు. ప్రజలపై మోడీ ప్రభుత్వం మోపుతున్న భారాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ మీరాస్, మద్దులూరి కోటయ్య, టి.రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మార్కాపురంలో మాట్లాడుతున్న నాయకులు

సర్పంచులకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపూడి

మండల పరిధిలోని అన్ని పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ వైసిపి కన్వీనర్ వాకా వెంకటరెడ్డి తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీల ఎంపికైనా గ్రామాల సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జగదీశ్వరరావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఖాశింపీరా, సహకార సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, కో అప్షన్ మెంబర్ ఇజ్రాయేల్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

రోడ్ల విస్తరణ పేరుతో తమ నివాస గృహాలను తొలగించడాన్ని మానుకోవాలని కోరుతూ గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు 11వ వార్డులో సోమవారం నిర్వహించిన మానమక్కం జగనన్నే కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ బావత వెంకటరెడ్డికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గిరిజన నాయకులు,గిరిజనులు,వైసిపి కార్యకర్తలు ర్యాలీగా మున్సిపల్ కార్యాల యం వరకూ వెళ్లి నిరసన ర్యాలీ నిర్వహించారు. కమీషనర్ ఫజులుల్లాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలంలో గిరిజన సంఘం జిల్లా నాయకుడు పేరంశ్రీనివాసరావు, గిరిజనులు పేరం నాగయ్య, దేవరకొండ సుబ్బయ్య, దేవరకొండ శ్రీను, తాతయ్య,నాయకులు నాగేశ్వరరావు, కోటయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గిరిజనులు

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని తిరుమలగిరి కాలనీలో నీటి ఎద్దడి నెలకొంది. దీంతో గిరిజన మహిళలు తాగు నీటి కోసం సోమవారం రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వేసవి ప్రారంభమైనప్పటి నుంచి తమ కాలనీకి మూడు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అది కూడా సక్రమంగా లేదన్నారు. దీంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులకు సమస్య వివరించినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారానైనా నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గత్యంతరం లేక తమ కాలనీకి దూరంగా ఉండే పొలాలకు వెళ్లి నీళ్ల తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. నీళ్ల కోసం పొలాలకు వెళ్లిన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోతే గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఈనెల 21న గాలి వానకు విద్యుత్ లైన్లు పడిపోయినట్లు తెలిపారు. పంపుహౌస్‌కు సరఫరా నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం మరమ్మతులు చేయించామన్నారు. వెంటనే తిరుమలగిరి కాలనీకి నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విటిడిఎ ప్రెసిడెంట్ వీరయ్య, గిరిజన మహిళలుతదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరకాలనీలో..

యర్రగొండపాలెంలోని వెంకటేశ్వర కాలనీలో 50 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. ఈ కాలనీకి ఐదు రోజులకు ఒక్కసారి నీటిని సరఫరా చేస్తున్నారు. అనీరు సరిపోవడం లేదు. దీంతో ఆగ్రహించిన కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తన కాలనీకి సమీపంలో ఓవర్ హెడ్ ట్యాంకు ఉన్నట్లు తెలిపారు. ఆ ట్యాంకు నుంచి తమకు నీరు సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నీటి సమస్య పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

అంకిత భావంతో పనిచేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఇద్దరికి కారుణ్య నియామక పత్రాలు సోమవారం అందజేశారు. కారుణ్య నియామకాలు పొందిన గంధం సురేంద్ర బాబు, జాజుల వెంకట నారాయణలకు విలేజ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీ కె.శ్రీనివాసులు, డిఆర్ఒ ఆర్.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ మల్లిక గర్గ్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్పీని కలిసి తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి 74 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు రామకృష్ణ, పల్లపురాజు, బి.మరియదాసు సిఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రక్తదాతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

రక్తదాతలకు సత్కారం

ప్రజాశక్తి- కొమరోలు

గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరంతర స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 45 మంది రక్తదానం చేశారు. రక్తదాతలను సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ యువత, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-పొదిలి

వేసవిలో ప్రజల సౌకర్యార్థం కొండాయపాలెం గ్రామ సచివాయానికి మూగచింతల గ్రామానికి చెందిన అంబటి శ్రీనివాస రెడ్డి రూ.10 వేల విలువైన వాటర్ కూలర్‌ను సోమవారం బహూకరించారు. వాటర్ కూలింగ్ మిషన్‌ను పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం సచివాయానికి వచ్చే ప్రజలు, సచివాలయ సిబ్బందికి వాటర్ కూలర్ ఎంతోగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాయపాలెం కార్యదర్శి గురవయ్య, డిజిటల్ అసిస్టెంట్ షేక్ బడేసా, సర్వే అసిస్టెంట్ షేక్ మాలిక్, ఇంజినీర్ అసిస్టెంట్ సుధారాణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ గురుబ్రహ్మం, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

ప్రజాశక్తి -వెలిగండ్ల

మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులను రామన మహాలక్ష్మి అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పెద్దదోర్నాల సర్పంచి చిత్తూరి హారికను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మా పద్మజ, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని వినోదరాయునిపాలెం ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. అందులో భాగంగా గ్రామ సర్పంచి ఘట్టమనేని అశోక్‌కుమార్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపిపి నలమలపు అంజమ్మ, కష్ణారెడ్డి దంపతులు అశోక్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కల్పన, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెర్ల అంజిరెడ్డి, పోలినేని వెంకటేశ్వర్లు, రమేష్, కంచర్ల సుధాకర్ ,మేడికొండ మురళీ, కొండయ్య,ఎంపిటిసి పొదపవన్ పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ కోటి రెడ్డి, బెజవాడ రాము, కార్యదర్శి ఆశా లక్ష్మి, ఎంపిడిఒ వై. శ్రీనివాసరావు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ సుజాత, ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, డాక్టర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న జరుగుమల్లి మండలం చింతలపాలెం సర్పంచి వేల్పుల హరిబాబు

ఎంపికైన సర్పంచులు, కార్యదర్శులను ఎంపిపి బెల్లం నిర్మల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామకృష్ణ, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, సర్పంచులు పాల్గొన్నారు. మండలపరిధిలోని చింతలపాలెం గ్రామ సర్పంచి వేల్పుల హరిబాబుకు కలెక్టర్ దినేష్ కుమార్ సుపరిపాలన అవార్డు అందజేసి సత్కరించారు. **దర్శి :** మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలు ఎంపికైన ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపిపి గోళ్లపాటి సుధారాణి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఒ కె. కుసుమకుమారి, వైస్ ఎంపిపి కొరివి ముసలయ్య, సర్పంచులు ఎం. వెంకటరెడ్డి, వెన్నపూస అమల, కొరివి చినకోటయ్య, డిఎల్‌పిఒ గుత్తా శోభన్‌బాబు పాల్గొన్నారు. **పొదిలి :** మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన సుదనాగుంట, తుమ్మగుంట, ఈగలపాడు, అక్కచెరువు పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీకృష్ణ ఇఒఆర్‌డి కె రాజశేఖర్, పంచాయితీ రాజ్ ఎఇ మస్తాన్ వలి పాల్గొన్నారు. **టంగుటూరు :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువా, పూలమాలతో పాలకవర్గం సన్మానించారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు, కందులూరు గ్రామ పంచాయతీల సర్పంచులు మద్దిరాల మమత, పసుమర్తి ఈశ్వరమ్మ, టంగుటూరు ఉపసర్పంచి మక్కెన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, రాచపూడి మస్తానయ్య, నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పసుమర్తి ఆనంద్ పాల్గొన్నారు.పాల్గొన్నారు. మండల పరిధిలోని కందులూరు గ్రామంలో సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, ఉప్పలపాటి రామరాజు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .**వెలిగండ్ల :** మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమవంలో జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి. ఎంపిపి రామన్న మహాలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి షేక్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** : స్థానిక పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామావత్ అరుణాబాయి, పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచి వనిపెంట గురువారెడ్డి, పంచాయితీ పాలక మండలి సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **త్రిపురాంతకం :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని జూపాడు గ్రామ సర్పంచి శైలజాకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. త్రిపురాంతకం ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి మురళీమోహన్‌కు జిల్లాస్థాయి ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందకున్నారు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని సానికవరం గ్రామంలో పోలెబోయిన రాములు, వారి కోడలు పోలెబోయిన కాశమ్మ జ్ఞాపకార్థం పోలెబోయిన సుబ్బారావు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రోజబాబు, అసిస్టెంట్ మేనేజర్ నాగ వీరయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటక యోగిరెడ్డి, గుంటక రమణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి- మద్దిపాడు

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించక పోతే చర్యలు తప్పవని ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి హెచ్చరించారు. మద్దిపాడులోని 1,2,34 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. ఉదయం 11గంటలలోపే పిల్లలకు గుడ్డు, భోజనం పాలు అందించాల్సి ఉన్నా 11-40 గంటలకు అందించక పోవడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తాగునీరు లేక పోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి సుజాత, సూపర్ వైజర్ జ్యోతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని కృష్ణం శెట్టిపల్లి గ్రామంలోనున్న పాలగుల్ల పెద్ద రంగారెడ్డి అప్పర్ ప్రైమరీ స్కూల్ డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ,డాక్టర్ గాయత్రీ బిపి, షుగర్ ,కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఫిట్స్,థైరాయిడ్, విషజ్వరాలు ,స్త్రీల సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

లోఓల్టేజ్‌తో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో శుక్రవారం రాత్రి గాలులతో కూడిన వర్షం కురిసింది. అప్పటి నుంచి లోఓల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అవుతోంది. మసీదు వీధి (పుల్లమ్మ చేను), అంబేద్కర్ నగర్, తిరుమలగిరి కాలనీలోలో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఫ్రిజ్, లైట్లు, మోటార్లు వెలగడం లేదని వాపోతున్నారు. ఈ విషయం గురించి విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసరావును వివరణ కోరగా వర్షానికి విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. మండల వ్యాప్తంగా 33 విద్యుత్ విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయన్నారు. ఏడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోయినట్లు తెలిపారు. ఎనిమిది విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. వెంటనే మరమ్మతు పనులు చేపట్టి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల హైస్కూల్ వద్ద సత్యసాయి జీవ సమితి ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయిబాబా ఆరాధన సందర్భంగా సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. అన్నదానాన్ని ఎస్ఐ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు జేసు సత్యనారాయణ, రమణారెడ్డి, గుప్తా, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్‌పర్సన్‌గా గాలిరెడ్డి

యర్రగొండపాలెం : పుల్లలచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్‌గా అలవాల గాలిరెడ్డి సోమవారం ప్రమాణం చేశారు. డైరెక్టర్లుగా కొర్లకుంట జానకీరఘు, సంపతి వెంకట్ రావు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి.పుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజరు, ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, వైఎస్ ఎంపిపి కందుల వెంకటయ్య, సర్పంచులు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, నాయకులు గోడిరెడ్డి క్షరివాసరెడ్డి, దోమకాళ్ల వెంకటేశ్వర్లు, గొడుగు అంజి, ఆళ్ల శ్రీకాంత్‌రెడ్డి, కర్ణశివ, వాసు, సుందరరావు, మాలిక్, కాశయ్య, దానియేలు, హనుమంతరావు, ప్రసాద్, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కషి చేయాలని గ్రామ సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, గ్రామనాయకులు తదితరులు సోమవారం తహశీల్దారు సంజీవరావును కలిసి విజ్ఞప్తి చేశారు. తొలుత ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహశీల్దారు సంజీవరావును కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తేటుపురం, కేసుపాలెం, తాళ్లపాలెం, పసుకుదురు, వెలగపూడి తదితర గ్రామాలలో రొయ్యల చెరువుల సాగు అధికంగా ఉందని తెలిపారు. రొయ్యల సాగులో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ అనంతవరంలో రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే విఆర్‌ఒ ద్వారా తన దష్టికి తెస్తే వెంటనే పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, కసుకుర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ప్రజాశక్తి-దర్శి

నివాళులర్పిస్తున్న నాయకులు

మండల పరిధిలోని శామంతపూడి గ్రామంలో పిడుగుపాటుతో మృతి చెందిన పోకూరి తిరుపతయ్య (47) కుటుంబానికి రూ. 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎపి రైతుసంఘం దర్శి డివిజన్ కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, తాండవ రంగారావు డిమాండ్ చేశారు. పిడుగుపాటుకు మృతిచెందిన పోకూరి తిరుపతయ్య మృతదేహాన్ని సోమవారం సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతూన్న 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి టి.రాజావెంకటాద్రి

బదిలీపై వెళ్లిన న్యాయమూర్తులకు సన్మానం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

న్యాయమూర్తులు-న్యాయవాదులు (బార్‌అండ్‌బెంచి) ఒకరినొకరు గౌరవించుకుంటూ రైలు పట్టాల్లా కలిసి ప్రయాణం కొనసాగించాలని 6వ ఆదనపు జిల్లా న్యాయమూర్తి టి. రాజావెంకటాద్రి తెలిపారు. స్థానిక కోర్టు భవనాల సముదాయంలో బదిలీ అయిన న్యాయమూర్తులను న్యాయవాద సంఘం సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ చౌదరి, న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు, కోర్టు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎంపిపి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటేశ్వర్లు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాల యంలో మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనికలపల్లి సర్పంచి రాధా కష్ణారెడ్డి మాట్లాడుతూ హర్యానా గేదెలకు బదులు మన రాష్ట్రంలోనే మంచి గేదెలను ఇప్పించాలని వెలుగు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఒ రాధ, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, వైస్‌ఎంపిపి ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రీఓపెన్ కేసులపై దృష్టి సారించాలి: కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన కార్యక్రమంలో వచ్చిన రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన రీ ఓపెన్ కేసులు 60 దాకా ఉన్నాయని రెండు రోజుల్లో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 11 నెలలు గడుస్తున్నా స్పందన రీ ఓపెన్ కేసుల పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ సిపిఓ, డిపిఓపై అసహనం వ్యక్తం చేశారు. స్పందన అర్జీలు పరిష్కరించడానికి ప్రతి శాఖకు సంబంధించిన 10 అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీలైనంత ఎక్కువ గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం పూట త్వరగా పనులకు వెళ్లి తీవ్ర వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ కిట్స్ కూలీలకు అందుబాటులో ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో కిరోసిన్ ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. గ్రామాల్లో దోమల వల్ల అంటువ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 13 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు ప్రకటించింది. 13 మంది గ్రామ సర్పంచ్‌లను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి శివ జ్యోతి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్యశాఖ జెడి సురేష్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, డిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, డిఎంహెచ్ఓ విజయమ్మ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్

గురుకులంలో పరీక్షల సందడి

- ఆరో తరగతికి, ఇంటర్‌కు పరీక్ష రాసిన విద్యార్థులు
- పోలీసుల భారీ బందోబస్తు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం పరీక్షల సందడి నెలకొంది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు గురుకుల పాఠశాలలో చేరే ఆరో తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు 406 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల విద్యా శాఖ అధికారి బి శివన్నారాయణ పర్యవేక్షణలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో కందుకూరుకు వెళ్లే ట్రాఫిక్కుని సైతం మళ్లించి అక్కడ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్వయంగా పర్యవేక్షించారు. పోలీసులు ఎప్పటికప్పుడు విద్యార్థులకు హాల్ టికెట్ల నెంబర్లతో పాటు రూములు చూపిస్తూ ఉన్నారు. వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో మధ్యాహ్నం సమయంలో పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దాదాపు 1500 మందికి పైగా భోజనాలను ఏర్పాటు చేశారు. అక్కడ వచ్చిన వారికి స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో తాగునీరు, మాస్కులు, మజ్జిగను అందజేశారు. మధ్యాహ్నం సమయంలో భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని విద్యార్థులు తల్లిదండ్రులు వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష రాయడానికి తరలొస్తున్న విద్యార్థులు

టిడ్కో గృహాలు పేదలకివ్వాలి: ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి

అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ గృహ పథకం కింద మహాయజ్ఞంలా 90 శాతం మేర నిర్మితమైన టిడ్కో గృహ నిర్మాణాలను మిగిలిన 10 శాతం పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం శింగరకొండ లోని టిడ్కో గృహ సముదాయాలను స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక పేదల సొంతింటి కల పెనుభారంగా తయారైందని అన్నారు. అధికారంలోకి రావడం కోసం నోటికొచ్చిన అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇళ్లు కట్టి ఇవ్వడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి తన తుగ్లక్ నిర్ణయాలతో ఇళ్ళ స్థలాల కొనుగోలు అంటూ కొత్త స్కాంకు తెర తీశారన్నారు. పనికి రాని భూములను మూడు నాలుగు రెట్ల అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించి వైసిపి నాయకులు మూటలు వెనకేసుకున్నారన్నారు. మొత్తంగా రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణ వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ కళ్ల ముందు జరుగుతున్న ఈ విషయాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-అద్దంకి: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగి, ఇంటిలోని టివి, ఏసి కాలి బూడిదయిన ఘటన పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని పెంకుటింటిలో సోమవారం జరిగింది. పట్టణానికి చెందిన ఊంద్ర మోహనరావు ఇంటిలో విద్యుత్ సార్ట్ సర్క్యూట్ కావడంతో ఒకసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో మహిళలు బయటకు వచ్చి విద్యుత్ మీటర్ వద్ద విద్యుత్ సరఫరా కాకుండా నిలుపుదల చేశారు. బయటకు పరుగులు తీశారు. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అధికారులు అందించిన వివరాలు మేరకు ఇంటిలో టివి, ఏసి, డబుల్ కాట్ మంచం, బట్టలు, విలువైన సామాన్లు వస్తువులు కాలిపోయినట్లు వెల్లడించారు. అయితే గ్యాస్ సిలెండర్ కనెక్షన్ తప్పించి సిలెండర్ ను బయటకు తీసుకురావడంతో పెను ప్రమాదమే తప్పిందని అంటున్నారు. ఈ ప్రమాదం వల్ల లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని అధికారులు వెల్లడించారు.

పేదలకు భూములు పంచాలి: రైతుసంఘం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

భూమిలేని పేదలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను, అక్రమార్కుల చెరలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఎర్రగొండ పాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లో అర్హులైన నిరుపేదలకు ఈ భూములను ఇవ్వాలని కోరుతూ ఏపీ రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలల్లోని అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములు కర్నూలు, గుంటూరు, కృష్ణా జిల్లాలో నివాసం ఉంటున్న భూస్వాములకు అసైన్మెంట్ చట్టాన్ని 9/77 ఉల్లంఘించి అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా విఆర్‌ఓలను లొంగదీసుకుని ఆక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించి దొంగ పాస్ పుస్తకాలతో అనుభవిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఈ అక్రమ ఆన్‌లైన్ వ్యవహారంపై విచారణ జరిపి వాటిని తొలగించి, దొంగ పాస్ పుస్తకాలు రద్దు పరచి, ఆయా గ్రామాలలో భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే మార్కాపురం ఉప కలెక్టర్ జోక్యం చేసుకొని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో భూమిలేని నిరుపేదలకు ఆయా మండలాల ఎమ్మార్వోల ద్వారా విచారణ చేపట్టి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రాన్ని ఉపకలెక్టర్ సేతుమాధన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొగ్గు రామిరెడ్డి, షేక్ నబి రసూల్ పాల్గొన్నారు.

ఉప కలెక్టర్ సేతు మాధవన్‌కు సమస్యను వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే సుస్థిరాభివృద్ధి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తరణ కేంద్ర ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థానిక సంస్థలైన పంచాయతీరాజ్ సంస్థల ద్వారానే సుసాధ్యమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్నారు. కార్యక్రమంలో విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల బోధనా సిబ్బంది కె లలిత, కె శ్రీనివాసరావు, రాష్టంలోని వివిధ జిల్లాల నుంచి శిక్షణ కోసం వచ్చిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న ఖాజాస్వామి

అవినీతిపై యువకుడి పోరాటం

ప్రజాశక్తి-పంగులూరు

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, చుట్టుపక్కల గ్రామాలకే ఆదర్శంగా నిలిచిన నూజిల్లపల్లి గ్రామాన్ని, అవినీతి అక్రమాలతో కుంభకోణాలమయంగా చేసి అవినీతి గ్రామంగా మార్చారని ఆ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అవినీతిపరులను శిక్షించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, జిల్లా స్థాయి అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, దీంతో అధికారులను కదిలించేందుకు, అవినీతిపరుల ఆట కట్టించేందుకు తాను నిరాహార దీక్ష చేస్తున్నానని ఆ గ్రామానికి చెందిన గొట్టిపాటి ఖాజాస్వామి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం పంగులూరులోని వేణుగోపాలస్వామి దేవాలయం పక్కన ఉన్న ఆడిటోరియంలో నిరాహార దీక్షను ప్రారంభించారు. దోషులను శిక్షించేంతవరకు తన పోరాటం ఆగదని కాజాస్వామి తెలిపారు. అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునే వరకు తాను పోరాటం చేస్తానని చెప్పారు. కాజా స్వామి చేస్తున్న నిరాహార దీక్షకు సంఘీభావంగా సోమవారం చందలూరు బాబురావు, పెంట్యాల శ్రీనివాసరావు, చందలూరి రాజీవ్ శాస్త్రి, చందలూరు రాజయ్య, మద్దినేని సుబ్బారావు, మద్దినేని రామకృష్ణులు దీక్షలో కూర్చున్నారు.

స్పందన అర్జీలను తక్షణం పరిష్కరించాలి

ప్రజాశక్తి-రేపల్లె

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి జగన్నాథ పార్థసారథి అధికారులను ఆదేశించారు. సోమవారం రెవెన్యూ డివిజల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 9 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే గొప్ప వేదిక స్పందన అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపిస్తున్నట్లు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

భూమిపూజ చేసిన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న నాయకులు

'త్రిబుల్ ఐటి' స్థాపనలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-పామూరు

త్రిబుల్ ఐటి కాలేజి స్థాపించడంలో ప్రభుత్వం విఫలమైయిందని టిడిపి రైతు సంఘం అధ్యక్షులు మన్నం రమణయ్య ఆరోపించారు. సోమవారం మండలంలోని దూబగుంట్ల గ్రామం వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూమిపూజ చేసిన త్రిబుల్ ఐఐటి శిలాఫలకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పామూరు మండలానికి చంద్రబాబునాయుడు హయాంలో కాలేజిని తీసుకోచ్చుకుంటే వైసిపి పాలనలో ఎత్తివేయడం దురదృష్టకరమన్నారు. పశ్చిమ ప్రాంత విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. విద్యార్థుల మీద ప్రేమ, అభిమానం ఉంటే శిలాఫలకాలు చేసిన దూబగుంట్ల గ్రామంలో త్రిబుల్ ఐటి కాలేజిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు శివశంకర్ ఉన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

'ఉపాధి' చట్టాన్ని కాపాడుకోవాలి

- బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

ప్రజాశక్తి-కనిగిరి

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. వామపక్ష పోరాటాల కృషి ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందని, దానిని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి చట్టాన్ని పేదలకు దూరమయ్యేలా తీరు వ్యవహరించటం దారుణమన్నారు. ఆర్థిక వ్యవస్థ మెరుగు పడాలంటే ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా కేటాయింపులు జరగని కారణంగా, సాంకేతిక మార్పులు తీసుకురావటం వల్ల వేతనాలు కూడా అందే పరిస్థితి లేక ఉపాధి చట్టానికి ప్రజలు దూరమవుతున్నారన్నారు. ఆర్థిక అసమానతలతో పాటు నిరుద్యోగం దేశంలో పెరిగిపోతుందన్నారు. జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టానికి కేంద్రం తూట్లు పొడిచిందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు భూములు పంచగా నేటి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు భూమిని దారాదత్తం చేస్తూ వ్యవసాయ రంగాన్ని రైతులకు దూరం చేస్తోందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, కెజె మస్తాన్, బడుగు వెంకటేశ్వర్లు, ఏ బ్రహ్మయ్య, యు వెంకటేశ్వర్లు, వై వీరనారాయణ, పి.శ్రీను, జి రాములు, ఎం ఆదిలక్ష్మి, కె.చెన్నమ్మ పాల్గొన్నారు.

కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

శిద్దా హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

ప్రజాశక్తి-చీమకుర్తి

కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శిద్దా హనుమంతరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. పి.గుడిపాడు పరిధిలోని కృష్ణసాయి గ్రానైట్ ఫ్యాక్టరీలో జరిగిన కార్యక్రమంలో భారీ రక్తదాన శిబిరాన్ని శిద్దా హనుమంతరావు ప్రారంభించారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న శిద్దా హనుమంతరావు

120 మంది రక్తదానం చేశారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేశారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్తలు పి.ఉదయ్, రైస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధి రంగమన్నార్, డైరెక్టర్ భాస్కర్‌రావు, కిమ్స్ వైద్యులు శ్రీహరిరెడ్డి, కార్తికేయరెడ్డి, సుంకర సుజని, మాధురి, రామాంజనేయులు, ఉదయ్, సంహిత, అశోక్‌కుమార్, కిమ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.అంకిరెడ్డి, కృష్ణసాయి గ్రానైట్స్ ప్రతినిధులు ఆర్.రాజా, రాంబాబు, కమలాకర్, తెనాలి నేత్రాలయ వైద్యులు సైదా పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ' జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యవతి, అన్నపూర్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.సత్యవతి,ఈదర అన్నపూర్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా 11వ మహాసభ ఒంగోలులో జరిగింది. ఈ మహాసభలో కొత్త జిల్లా ఆఫీసు బేరర్స్‌గా 19 మంది, మరో 24 మంది కలిపి 43 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా వై.సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈదర అన్నపూర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సరళకుమారి, కోశాధికారిగా కెవి.సుబ్బమ్మ, జిల్లా ఉపాధ్యక్షులుగా సుజాత, రాధమ్మ, స్వర్ణకుమారి,

జిల్లా కమిటీ కార్యవర్గం

యం.శోభారాణి, సుభాషిణి కార్యదర్శులుగా పి.కల్పన, యం.ధనలక్ష్మి, నిర్మలాకుమారి, ప్రభావతి, కె.భాగ్యలక్ష్మి, చైతన్య భారతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

'పీపుల్స్ సర్వే'కి విశేష స్పందన: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్రంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలను అమలు చేసి.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రజల ఆదరణను చూరగొన్నారని, ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమైన మెగా పీపుల్స్ సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం కోటి కుటుంబాలకు చేరిన సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 15వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు వారి భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై వారి అభిప్రాయాలను సేకరించారని చెప్పారు. ఈ

మహిళతో మాట్లాడుతున్న బాలినేని

సర్వేలో తొలి 15 రోజుల్లో కోటి కుటుంబాలు పాల్గొనగా 79 లక్షలకు పైగా జగన్ పాలనకు మద్దతుగా మిస్డ్ కాల్స్ వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలోని 1.65 కోట్ల కుటుంబాలకు గాను 100 శాతం కుటుంబాలకు సర్వే ద్వారా సందర్శించడం జరుగుతోందన్నారు. సర్వేలో భాగంగా ఒంగోలు నియోజకవర్గంలో 54,702 కుటుంబాలను సందర్శించామని, రాబోయే రోజుల్లో మిగిలిన కుటుంబాలను సందర్శించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. నవరత్న హామీలను 100 శాతం నెరవేర్చిన సిఎం జగన్‌ను ప్రజలు విశ్వసిస్తున్నారని సర్వేలో ప్రజలు అందిస్తున్న మద్దతు ద్వారా తెలుస్తోందని చెప్పారు.

గోపాలనగర్‌లో 'గడపగడపకూ..'

స్థానిక ఐదో డివిజన్ గోపాలనగర్ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, ఎపిపి కె వెంకటేశ్వర్లు, ఐదో డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి, వైసిపి నాయకులు ఎందేటి రంగారావు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉప కేంద్రం ప్రారంభం..

స్థానిక గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 33 బై 11కెవి సెమి ఇండోర్ విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు.

'అర్జీల' పరిష్కారంలో సహేతుకత ముఖ్యం

కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో 'డయల్ యువర్ కలెక్టర్', 'స్పందన' కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సమస్యపై పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని స్పష్టం చేశారు. 'జగనన్నకు చెబుదాం' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన

సమస్యలు వింటున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు, పి.ఎ. టు స్పెషల్ కలెక్టర్ చెన్నయ్య, డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హెలాషారోన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు

మలేరియా నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సంబంధిత శాఖలు దీనిపై మరింత దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 25న ప్రపంచ మలేరియా దినం సందర్భంగా జిల్లాలోని పరిస్థితిపై సంబంధిత విభాగాల ఉన్నతాధికారులతో సోమవారం ఆయన స్పందన హాలులో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నాలుగేళ్లగా మలేరియా కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఒక్కరు కూడా మలేరియా బారిన పడకుండా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలన కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థ

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సుపరిపాలన కోసం ప్రభుత్వాలు పంచాయతీరాజ్ ఏర్పాటు చేశాయని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణరెడ్డి, జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి సంయుక్తంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1993లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలు రాజ్యాంగబద్ధం చేయబడ్డాయని తెలిపారు. 1992 డిసెంబర్ 22న లోక్ సభ, 23న రాజ్యసభ ఆమోదించిన తరువాత 17 రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాయన్నారు. అనంతరం 1993 ఏప్రిల్ 23న రాష్ట్రపతి ద్వారా ఆమోదం పొంది 24 ఏప్రిల్ 1993 ఏప్రిల్ 24 నుంచి ఈ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. మొదటి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని 2010 ఏప్రిల్ 24న ప్రకటించారని, అప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ



అవార్డు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సేవధ్యంలో ప్రతి ఏడాది వివిధ అంశాలలో గ్రామాలు సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకొని గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది, జిల్లా స్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించటంలో గ్రామ పంచాయతీలు పోటీ పడి 1,2, మరియు 3 స్థానాలలో మొత్తం 17 గ్రామ పంచాయతీ లకు అవార్డులు ప్రదానం చేశామన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా నుండి రాచర్ల గ్రామం, త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామ పంచాయతీలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించినందుకు గానూ అవార్డులను అందుకొన్నాయన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో పంచాయతీ రాజ్ శాఖ సిబ్బందికి నిర్వహించిన వివిధ క్రీడలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అవార్డులు పొందిన అన్ని గ్రామ పంచాయతీలకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి, డిపిఒ జివి నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.